క్లుప్తంగా

సీసీ రోడ్ల నిర్మాణం

ఉత్తరచిరువోలులంక(మోపిదేవి): జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఉత్తర చిరువోలులంక గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టామని సర్పంచ్ చింతా శ్రీనివాసరావు తెలిపారు. పంచాయతీరాజ్ ఏఈ బొప్పన శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా పరిషత్ రోడ్డు నుంచి శివాలయం వరకు రూ. 4 లక్షల నిధులతో 75 మీటర్ల సీసీ రోడ్డు, జిల్లా పరిషత్ రోడ్డు నుంచి గుర్రమ్మ తల్లి ఆలయం వరకు రూ. 4.50 లక్ష లతో 86 మీటర్ల సీసీ రోడ్డు నిర్మిస్తున్నామని చెప్పారు.

వాటర్ బాటిల్స్ పంపిణీ

బోడగుంట(మోపిదేవి): ప్రభుత్వం నూతనంగా పాఠశాల విద్యార్థులకు జగనన్న గోరుముద్దలో భాగంగా ప్రవేశపెట్టిన రాగిజావకు స్థానిక దాత అనపర్తి గుప్తా తన వంతు సాయంగా 35 గ్లాసులు, వాటర్ బాటిల్స్ అందజేశారు. సర్పంచ్ నందిగం మేరీరాణి బోడగుంట ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శనివారం వీటిని పంపిణీ చేశారు. నందిగం అభిషేకరావు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు

మోపిదేవి: పశువులకు శనివారం గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. మోపిదేవి వెటర్నరీ పశువైద్యశాలలో శనివారం ఈ కార్యక్రమాన్ని జెడ్పీటీసీ మెడబలిమి మల్లికార్జునరావు, సర్పంచ్ నందిగం మేరీరాణి ప్రారంభించారు. వెటర్నరీ పశు వైద్యులు డాక్టర్ ఎం. నందకిషోర్ రావు మాట్లాడుతూ ఈనెల 25 నుంచి ఏప్రిల్ 24వ తేదీ వరకు ఇంటింటా పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేస్తామని చెప్పారు. మోపిదేవి వెటర్నరీ కేంద్రం పరిధిలో 5,200 పశువులను గుర్తించామన్నారు.

ఘంటసాల(అవనిగడ్డ): ఘంటసాలలో 50 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. కార్యక్రమాన్ని ఎంపీపీ వేమూరి రజనీకుమారి, ఏఎంసీ చైర్మన్ వేమూరి వెంకట్రావ్ ప్రారంభించారు. ఘంటసాల మండల పశువైద్యాధికారి కె. అభిలాష్ పాల్గొన్నారు.

నేటి నుంచి వైఎస్సార్ ఆసరా సంబరాలు

మచిలీపట్నంటౌన్: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్సార్ ఆసరా పథకం లబ్ధిదారులకు చేరవేసేందుకు గానూ నగరంలోని పలు డివిజన్లలో సంబరాలు నిర్వహిస్తున్నామని నగర మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం 35, 36, 27 డివిజన్ల పరిధిలోని లబ్ధిదారులతో రాజుపేట షాదీఖానాలో ఉదయం 9 గంటలకు, 32, 33, 34 డివిజన్లకు కాపు కల్యాణ మండపంలో 11 గంటలకు, 45, 46, 47 డివిజన్లకు పద్మావతి బీఈడీ కళాశాలలో మధ్యాహ్నం 3 గంటలకు ఆసరా సంబరాల జరుగుతాయని చెప్పారు. ఈ డివిజన్లలో 396 సంఘాలకు గానూ 3,042 మంది మహిళలకు రూ. 3.75 కోట్లు ఆసరా ద్వారా లబ్ధి చేకూరుతుందని వివరించారు.

వసంత నవరాత్రి పూజలు

బంటుమిల్లి: స్థానిక శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో వసంత నవరాత్రి పూజలు ఘనంగా జరుగుతున్నాయి. ఉగాది పండుగ రోజు నుంచి ప్రారంభమైన పూజలు తొమ్మిది రోజులు జరుగుతాయని అర్చకుడు వేణుగోపాలాచార్యులు తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 30వ తేదీన జరగనున్న సీతారామ కల్యాణం సందర్భంగా శనివారం భక్తులు పసుపు కొట్టి కల్యాణోత్సవాలను లాంఛనంగా ప్రారంభించారు. ఉత్సవాల్లో భాగంగా ప్రతి రోజు సాయంత్రం మహిళా భక్తులు విష్ణు సహస్రనామ పారాయణ, వేంకటేశ్వర గానామృతం తదితర స్తోత్రాలను పారాయణ చేస్తున్నారు. ఉత్సవాల సందర్భంగా స్వామివారి ప్రధాన మూర్తులను సుందరంగా అలంకరించి పూజలు నిర్వహిస్తున్నారు.

మాజీ సర్పంచి ప్రభాకరరావు మృతి

గూడూరు: సీపీఐ సీనియర్ నాయకుడు, కప్పలదొడ్డి మాజీ సర్పంచి యక్కల ప్రభాకరరావు(76) శనివారం మృతి చెందారు. 1989-94, 2007-12 మధ్యకాలంలో రెండుసార్లు సర్పంచిగా పనిచేశారు. గ్రామంలో 1974లో ఏర్పాటు చేసిన బాలభాస్కర చేనేత సహకర సంఘానికి సుదీర్ఘకాలం మేనేజర్‌గా పనిచేసి సంఘ అభివృద్ధికి పాటుపడ్డారు. ఆయన మృతికి సీపీఐ పెడన నియోజకవర్గ కార్యదర్శి పేరిశెట్టి ఉమాకాంతం, నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

31 వరకు ధాన్యం కొనుగోళ్లు

ఘంటసాల(అవనిగడ్డ): ఖరీఫ్ 2022 పంట కాలానికి వరి పండించిన రైతుల ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రాల ద్వారా ఈనెల 31వ తేదీ వరకు కొనుగోలు చేస్తారని ఏఓ కె. మురళీకృష్ణ తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నీటి సంరక్షణపై ర్యాలీ

చల్లపల్లి: నీటి సంరక్షణ అందరి బాధ్యత అని జెడ్పీటీసీ రాజులపాటి కల్యాణి అన్నారు. శనివారం ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా స్థానిక జెడ్పీ హైస్కూల్ విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. హెచ్ఆర్‌సీఓఐ రాష్ట్ర చైర్మన్ రాజులపాటి శివప్రసాద్, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, పంచాయతీ ఈఓ పడమట సుకుమార్ పాల్గొన్నారు.

'కల్యాణమస్తు' అందజేత

బంటుమిల్లి: మణిమేశ్వరం గ్రామానికి చెందిన మహిళా రైతు చల్లేటి సుబ్బమ్మ కుమారుని వివాహం, రామవరపుమోడి గ్రామానికి చెందిన కాగిత ఏడుకొండలు కుమార్తె వివాహం ఇటీవల జరిగాయి. కల్యాణమస్తు పథకంలో ఒక్కొక్కరికి రూ. 20 వేల విలువ చేసే బంగారు నాణేలను జిల్లా సభ్యుడు ఏవీ నగేష్, గుడ్లవల్లేరు చిల్లింగ్ సెంటర్ మేనేజరు టి. సత్యనారాయణ అందజేశారు. పాల కేంద్రాల అధ్యక్షులు టి. వెంకట కుసుమకుమారి, జి. రాంబాబు, సూపర్‌వైజరు సీహెచ్ వరప్రసాదు పాల్గొన్నారు.

మత్స్య ఉత్పత్తులపై అవగాహన పెరగాలి

- స్టాల్స్ ఏర్పాటుతో ఆదాయం పెంచుకోవాలి
- ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు
- పాలకాయతిప్పలో ముగిసిన శిక్షణ తరగతులు


శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే రమేష్‌బాబు

కోడూరు: ఆదాయ వనరులు సమకూర్చే మత్స్య ఉత్పత్తుల తయారీ, విక్రయాలపై మత్స్యకారులు అవగాహన పెంచుకోవాలని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు అన్నారు. పాలకాయతిప్ప గ్రామంలో ఎన్‌డీపీ –జీసీఎఫ్ సంయుక్త ఆధ్వర్యంలో మత్స్యశాఖ అధికారులు నిర్వహిస్తున్న విలువ ఆధారిత మత్స్య ఉత్పత్తుల తయారీ శిక్షణ తరగతులు శనివారంతో ముగిశాయి. మత్స్యశాఖ ఏడీ సీహెచ్ వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముగింపు సభలో ఎమ్మెల్యే రమేష్‌బాబు మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మత్స్యకారులకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, వేట నిషేధ సమయంలో ప్రతి మత్స్యకార కుటుంబానికి అండగా ఉంటూ నిషేధ భృతిని అందిస్తున్నారని చెప్పారు. ఫిష్ ఆంధ్ర పేరుతో మత్స్య సంపదను విక్రయించుకునేందుకు వివిధ రకాల స్టాల్స్ ఏర్పాటుకు ప్రభుత్వం సబ్సిడీ అందిస్తోందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం నాన్‌వెజ్ పచ్చళ్ల వైపు ప్రజలు మొగ్గు చూపుతున్నారని, చేపలు, రొయ్యల పచ్చడి తయారీ చేసి వీటిని బయటి ప్రాంతాలతో పాటు స్థానికంగా కూడా విక్రయించుకునేలా చొరవ తీసుకోవాలన్నారు.

బీచ్ పర్యాటకులకు ఉత్పత్తులు పరిచయం చేయండి

హంసలదీవి బీచ్‌కు నిత్యం వేలాది మంది పర్యాటకులు వస్తున్నారని, వీరికి మత్స్య ఉత్పత్తులను పరిచయం చేయాలని రమేష్‌బాబు సూచించారు. బీచ్‌కు వచ్చే వారిని ఆకట్టుకునేందుకు ప్రభుత్వం 75 శాతం సబ్సిడీతో అందిస్తున్న మినీ ఫిష్ రిటైల్ అవుట్‌లెట్‌ను పాలకాయతిప్పలో ఏర్పాటు చేసుకుని, అక్కడ మత్స్య ఉత్పత్తుల విక్రయాలు చేపట్టాలన్నారు. ఎండు చేపలు, ఎండు రొయ్యలు విక్రయించుకోవాలని సూచించారు. అనంతరం శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లను అందించారు. ఉదయం మత్స్య కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆళ్ల అస్మిత మహిళలకు ఫిష్ కట్‌లెట్ తయారు చేసే విధానాన్ని వివరించారు. జెడ్పీటీసీ యాదవరెడ్డి వెంకటసత్యనారాయణ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పరిశె మాధవరావు, జిల్లా రైతు విభాగం కార్యదర్శి కొండవీటి వీరవెంకట నారాయణ రావు, సర్పంచి కొక్కిలిగడ్డ భిక్షాలు, ఎంపీటీసీ బడే హేమగంగాధరరావు, ఎస్సీ సెల్ కన్వీనర్ వెన్నా ప్రసాద్, మత్స్యకార నేత చిలకలపూడి ధర్మయ్య, ఉప సర్పంచి ఇంకొల్లు మురళీకృష్ణ, ఎఫ్‌డీఓ సత్యనారాయణ, వీఎఫ్ఏలు నరేంద్ర, గోపి పాల్గొన్నారు.

జగనన్న కాలనీల్లో సకల సౌకర్యాలు

కోడూరు: జగనన్న కాలనీల్లో ప్రజలకు అవసరమైన సకల సౌకర్యాలు కల్పిస్తున్నామని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు అన్నారు. ఉల్లిపాలెం జగనన్న కాలనీలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన విద్యుత్ లైన్, ట్రాన్స్‌ఫార్మర్లను ఎమ్మెల్యే శనివారం ప్రారంభించి మాట్లాడారు. ప్రతి పేదవాడికి సొంత గృహం ఉండేలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఇళ్ల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని వివరించారు. ఇళ్ల స్థలాలు పొందిన లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసుకోవాలన్నారు. అనంతరం లే అవుట్‌లోని 80 ఇళ్లకు సంబంధించి ఏర్పాటు చేసిన విద్యుత్ లైన్‌ను ప్రారంభించారు. జెడ్పీటీసీ యాదవరెడ్డి వెంకటసత్యనారాయణ, సర్పంచి పావని, ఏడీఏ సుబ్రహ్మణ్యం, పీఏసీఎస్ చైర్‌పర్సన్లు పరిశె మాధవరావు, కటకం కుటుంబరావు, ఎంపీటీసీలు బడే గంగాధరరావు, సనకా శైలజ, ఏఈ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అన్నలాంటి ఆదరణ


కోడూరులో సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న మహిళలు

కృత్తివెన్ను: ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు అన్నలాంటి ఆదరణ పంచే మంచి మనస్సు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సొంతమని డ్వాక్రా మహిళలు అన్నారు. వైఎస్సార్ ఆసరా మూడో విడతలో భాగంగా శనివారం సీఎం బటన్ నొక్కడంతో డ్వాక్రా మహిళలు హర్షం వ్యక్తంచేశారు. కృత్తివెన్ను మండలంలోని 1010 స్వయం సహాయక సంఘాలలోని 11,110 మంది సభ్యులకు రూ. 10,59,73,733 వైఎస్సార్ ఆసరాలో భాగంగా రుణ మాఫీ జరిగిందని ఏపీఎం ప్రసాద్‌కుమార్ తెలిపారు. దీంతో కృతివెన్ను భారతీ మండల సమైఖ్య ఆధ్వర్యంలో స్థానిక స్త్రీశక్తి భవనం వద్ద డ్వాక్రా మహిళలు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి జోగి రమేష్, దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. జెడ్పీటీసీ సభ్యురాలు రత్నకుమారి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ వెంకట్రాజు, ఎంపీడీఓ పిచ్చిబాబు, ఏపీఎం ప్రసాద్‌కుమార్, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

కోడూరులో..

కోడూరు: మహిళల అభ్యున్నతికి జగనన్న అనేక పథకాలు అమలు చేస్తూ అండగా నిలుస్తున్నారని ఎంపీపీ కొండవీటి వెంకటకుమారి అన్నారు. వైఎస్సార్ ఆసరా మూడో విడత నగదు జమ చేయడంతో స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి డ్వాక్రా మహిళలు క్షీరాభిషేకం చేశారు. మండలంలోని 1,006 గ్రూపులకు సంబంధించి 11.066 మంది మహిళలకు 10.46 కోట్ల నగదు ఆసరా పథకం ద్వారా వారి ఖాతాల్లో జమ అయ్యాయని ఇన్‌చార్జి ఎంపీడీఓ పాండురంగారావు తెలిపారు.


కృత్తివెన్నులో సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న డ్వాక్రా మహిళలు

చిరుధాన్యాలపై అవగాహన

పెదప్రోలు(మోపిదేవి): చిరుధాన్యాలతో ఆడపిల్లల్లో రక్తహీనత రాకుండా నివారించవచ్చని, విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం గోరుముద్దలో భాగంగా నూతనంగా రాగిజావ ఇస్తోందని ఐసీడీఎస్ మండల సూపర్‌వైజర్ జీవీ పద్మావతి అన్నారు. మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమం, విద్యార్థులతో ర్యాలీ శనివారం నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్లు నాగమల్లేశ్వరి, బుజ్జిపాప, కృష్ణకుమారి, శ్రీలక్ష్మీ, తిరుపతమ్మ, వాణి పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం

పెడన: స్త్రీ శిశు సంక్షేమ శాఖ ద్వారా గర్భిణులు, బాలింతలు, కిషోర బాలికలకు అంగన్‌వాడీల ద్వారా పౌష్టికాహారం అందిస్తోందని ఎంపీపీ రాజులపాటి వాణి అన్నారు. నందమూరు సెక్టార్ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడా వారోత్సవాలను నందమూరు జెడ్పీహెచ్ఎస్‌లో శనివారం నిర్వహించారు. ఎంపీపీ వాణి మాట్లాడుతూ సీఎం జగనన్న మహిళల ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తున్నారని చెప్పారు. మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు, మాజీ ఎంపీపీ రాజులపాటి అచ్యుతరావు,సర్పంచ్ పరసా నరసింహారావు, ఐసీడీఎస్ రూరల్ సూపర్‌వైజర్ ఎ. లక్ష్మీ పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో పౌష్టికాహారం

మచిలీపట్నంటౌన్: చిరుధాన్యాలతో గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందుతుందని ఐసీడీఎస్ అర్బన్ ప్రాజెక్టు సూపర్‌వైజర్ డి. మాలతీదేవి అన్నారు. నగరంలోని సర్కారుతోట అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పోషణ్ పక్వాడా వారోత్సవాల్లో భాగంగా పౌష్టికాహారం తీసుకోవటం వల్ల కలిగే ఉపయోగాలను గర్భిణులు, బాలింతలకు ఆమె వివరించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

గరిశపూడిలో ర్యాలీ

కృత్తివెన్ను: పోషణ్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా శనివారం గరిశపూడి పంచాయతీ తాడివెన్ను అంగన్‌వాడీ కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్యామలగౌరి చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.


గరిశపూడి పంచాయతీలో అవగాహన ర్యాలీ


చిరుధాన్యాలపై అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మావతి

గూడూరు: మండలంలోని తరకటూరు, మల్లవోలు సెక్టార్లలో గర్భిణులు, బాలింతలకు చిరు ధాన్యాలపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఐసీడీఎస్ సీడీపీఓ కె.గ్లోరి, ఆయా గ్రామాల సర్పంచులు చిన్నం వెంకటరమణమ్మ, బొర్రా సాంబశివయ్య, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

బంటుమిల్లి: మండల పరిధిలోని ములపర్రు, మణిమేశ్వరం గ్రామాల్లో శనివారం పోషణ్ పక్వాడా కార్యక్రమాలు నిర్వహించారు. ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ఐసీడీఎస్ అధికారులు పాల్గొని బాలింతలు, గర్భిణులకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. వైస్ ఎంపీపీ ఓ. చిన్నారిబాబు, సర్పంచ్ బి. మంగమ్మ, ఏసీడీపీఓ సుధారాణి, సూపర్‌వైజరు నాగలక్ష్మీ పాల్గొన్నారు.

మసీదుల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించండి

కలెక్టర్ రంజిత్‌బాషా


మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌బాషా. చిత్రంలో ఎమ్మెల్సీ రుహుల్లా తదితరులు

చిలకలపూడి(మచిలీపట్నం): పవిత్ర రంజాన్‌కు మసీదుల వద్ద ప్రార్థనలకు వచ్చే ముస్లింలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ పి. రంజిత్‌బాషా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశపుహాల్‌లో శనివారం సాయంత్రం అధికారులు, ముస్లిం నాయకులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ మసీదుల వద్ద పారిశుద్ధ్యం మెరుగుపరచడంతో పాటు తాగునీరు, విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగకుండా చూడాలన్నారు. తాగునీరు లేకపోతే ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేయాలని చెప్పారు. రేషన్‌షాపుల ద్వారా బియ్యం, కందిపప్పు, పంచదార అందిస్తున్నామని, అదనంగా గోధుమలు కూడా సరఫరా చేసేందుకు ప్రభుత్వానికి నివేదించామన్నారు. రంజాన్ మాసంలో సమస్యలు తెలిపేందుకు కంట్రోల్ రూమ్ నెంబర్ 9963478976 ను ఏర్పాటు చేశామని చెప్పారు. ఎమ్మెల్సీ రుహుల్లా మాట్లాడుతూ రంజాన్ మాసంలో మసీదుల వద్ద ఎలాంటి సమస్యలు లేకుండా ప్రభుత్వ పరంగా చర్యలు చేపట్టాలన్నారు. మునిసిపల్ మాజీ చైర్మన్ షేక్ సలార్‌దాదా ముస్లిం పెద్దలతో కలిసి కలెక్టర్ పి. రంజిత్‌బాషా, ఎమ్మెల్సీ రుహుల్లాను సత్కరించారు. డీఆర్వో ఎం. వెంకటేశ్వర్లు, మైనార్టీ సంక్షేమశాఖాధికారి షంషున్నీసాబేగం, డీఎంహెచ్ఓ డాక్టర్ గీతాబాయి, ఆర్డీవోలు పాల్గొన్నారు.

కరగ్రహారం లేఅవుట్‌ను పరిశీలించిన పేర్ని, జేసీ


జగనన్న లేఅవుట్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పేర్ని నాని, జేసీ అపరాజిత సింగ్

కోనేరుసెంటర్: బందరు మండలం కరగ్రహారంలోని జగనన్న లేఅవుట్‌ను బందరు ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య (నాని) జిల్లా జాయింట్ కలెక్టర్ అపరాజితసింగ్‌తో కలిసి శనివారం పరిశీలించారు. లే అవుట్ అభివృద్ధి పనులను పరిశీలించి త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మెరక పనులు త్వరగా పూర్తి చేయాలని, విద్యుత్ సౌకర్యానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. డ్వామా పీడీ జీవీ సూర్యనారాయణ, పంచాయతీరాజ్ ఈఈ తోట లక్ష్మీనారాయణ, తహసీల్దార్ డి. సునీల్‌బాబు, మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, నగరపాలక సంస్థ కమిషనర్ చంద్రయ్య, కార్పొరేటర్లు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

హోంగార్డుకు గాయాలు

కోనేరుసెంటర్: బొలేరో వాహనం ఢీ కొనడంతో హోంగార్డుకు గాయాలయ్యాయి. శారదా నగర్‌కు చెందిన సీహెచ్ సుందరం ఏఆర్ విభాగంలో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్నాడు. సుందరం శనివారం హౌసింగ్ బోర్డు కాలనీ నుంచి లక్ష్మీటాకీస్ సెంటర్ వైపునకు బైక్‌పై వస్తుండగా వేగంగా వచ్చిన బొలేరో వాహనం ఢీకొనడంతో గాయపడ్డాడు. పోలీసులు కేసు నమోదు చేశారు.

మంగినపూడి బీచ్‌లో 'సాగర్ అభియాన్'

కోనేరుసెంటర్: కేంద్ర రక్షణ మంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు శనివారం కృష్ణా విశ్వవిద్యాలయం ఎన్‌సీసీ క్యాడెట్లు మంగినపూడి బీచ్ ఒడ్డున పునీత్ సాగర్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. సముద్రతీరం వెంబడి ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రం చేశారు. 16వ ఆంధ్ర బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ సంసర్‌సింగ్, ఎన్‌సీసీ ఆఫీసర్ లెఫ్టినెంట్ డాక్టర్ డి. రామశేఖర్‌రెడ్డి, నిర్మల, సెయింట్ ఫ్రాన్సిస్ పాఠశాలఎన్‌సీసీ క్యాడెట్‌లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ పోటీలకు ఘంటసాల విద్యార్థి ప్రదర్శన

ఘంటసాల(అవనిగడ్డ): ఘంటసాల జెడ్పీ హైస్కూల్‌కు చెందిన పదో తరగతి విద్యార్థి బి. తేజ విఠల్ రూపొందించి స్మార్ట్ ఏటీఎం జాతీయ స్థాయి ఇన్‌స్పైర్ మనాక్ పోటీలకు ఎంపికైందని ప్రధానోపాధ్యాయుడు శ్రీరంగవల్లి తెలిపారు. ఫిజిక్స్ ఉపాధ్యాయుడు విజయ్ కుమార్ సహకారం, హెచ్ఎం ప్రోత్సాహంతో చేసిన ఈ స్మార్ట్ ఏటీఎం యంత్రం ఏటీఎంలో డబ్బులు లేకపోతే ఇండికేషన్ ద్వారా గదిలోకి వెళ్లకుండానే విషయం తెలుసుకునేలా రూపొందించారు. ఈ సందర్భంగా విద్యార్థి తేజ విఠల్‌ని పలువురు అభినందించారు.

ఒకటో తేదీనే పెన్షన్ ఇస్తున్నారయ్యా

కోనేరుసెంటర్/మచిలీపట్నంటౌన్: జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి నెలా ఒకటో తేదీన ఠంచన్‌గా పెన్షన్లు ఇస్తున్నారయ్యా అని వాడపాలెంకు చెందిన పలువురు వృద్ధులు, వితంతువులు వైఎస్సార్ సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జి పేర్ని కిట్టుతో చెప్పి ఆనందం వ్యక్తం చేశారు. వాడపాలెం గ్రామంలో, నగరంలోని 50వ డివిజన్ మందులగూడెంలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. పేర్ని కిట్టు స్థానికుల సమస్యలు తెలుసుకుని మాట్లాడారు. వివిధ పథకాల ద్వారా తమకు అందిన లబ్ధిని స్థానికులు వివరించారు. కార్యక్రమాల్లో మాజీ జెడ్పీటీసీ లంకే వెంకటేశ్వరరావు, గ్రామ పెద్దలు, వైఎస్సార్ సీపీ 50వ డివిజన్ ఇన్‌చార్జి మరీదు నాగరాజు, కార్పొరేటర్లు పల్లి శేఖర్, ఐనం తాతారావు, కో–ఆప్షన్ సభ్యుడు బేతపూడి రవి, నాయకులు పాల్గొన్నారు.

లక్ష్య విద్యార్థిని ప్రతిభ

కోడూరు: నూనె లక్ష్మణబాబు మెమోరియల్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలుగు రాష్ట్రాల స్థాయి స్కాలర్‌షిప్ టెస్ట్ పోటీల్లో కోడూరు లక్ష్య పాఠశాల ఎనిమిదో తరగతి విద్యార్థి కంచర్లపల్లి రమ్యసహస్ర రాష్ట్ర స్థాయి ద్వితీయస్థానంలో నిలిచిందని స్కూల్ డైరెక్టర్ శివనాగరాజు తెలిపారు. విద్యార్థినిని మెమోరియల్ ఫౌండర్ నూనె లక్ష్మణ్‌బాబు తదితరులు అభినందించారు.

అలరించిన వేణు గానం

మచిలీపట్నంటౌన్: త్యాగరాజ సంగీత విద్యాపీఠం మచిలీపట్నం స్వర్ణోత్సవ సంగీత సభల్లో భాగంగా శనివారం గూడూరు ద్రోణేంద్ర ఫణికుమార్ వేణుగానం ఆహూతులను ఎంతగానో అలరించింది. మొదిలి చంద్రశేఖర్ గాత్ర కచేరీ వీనుల విందు చేసింది.

మాదక ద్రవ్యాలతో జీవితాలు నాశనం

మచిలీపట్నంటౌన్: మాదక ద్రవ్యాలతో జీవితాలు, కుటుంబాలు నాశనమవుతాయని జిల్లా వికలాంగ సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బి. రామకుమార్ అన్నారు. స్థానిక యూటీఎఫ్ హాల్‌లో శనివారం మాద క ద్రవ్యాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలను వివరించారు. డ్రగ్ నియంత్రణ జిల్లా ప్రతినిధి గొర్రె శంకరరావు, డ్రగ్ డీఎడిక్షన్ సెంటర్ల కౌన్సిలర్లు, ఎన్జీవోలు పాల్గొన్నారు.

గుంటూరు బాపనయ్యకు నివాళి

చల్లపల్లి: మాజీ ఎమ్మెల్యే గుంటూరు బాపనయ్య వర్ధంతి కార్యక్రమం శనివారం స్థానిక గుంటూరు బాపనయ్య భవన్‌లో సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. బాపనయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సీపీఎం జిల్లా నాయకులు శీలం నారాయణ, మండల కార్యదర్శి యద్దనపూడి మధు, వాకా రామచంద్రరావు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత ముఖ్యం

కృత్తివెన్ను: ప్రజలు ఆరోగ్యకరమైన జీవనం సాగించాలంటే పరిసరాలతో పాటు వారి వ్యక్తిగత పరిశుభ్రత ముఖ్యమని ఓడీఎఫ్ బృంద సభ్యులు అన్నారు. శనివారం వారు మండల పరిధిలోని కొమాళ్లపూడి పంచాయతీని క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. బృందం సభ్యులు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు తాగునీటి సౌకర్యం, టాయిలెట్స్ నిర్వహణ, చెత్త నుంచి సంపద కేంద్రం నిర్వహణ, ఆదాయం తదితర అంశాలను పరిశీలించారు. డ్రెయిన్లు, బహిరంగ మలవిసర్జన, గ్రామంలో టాయిలెట్లు వాడకం తదితర అంశాలను పరిశీలించారు. ఎంపీపీ గరుడప్రసాద్, టీమ్ లీడర్ కె. కుమార్, సభ్యులు ఎస్. సుజాత, ఆర్. తారక్‌చారి, కె. వెంకటేష్, పి. వెంకటేష్, ఈఓపీఆర్‌డీ మార్కండేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి ఉమామహేశ్వరి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రొబేషన్ డిక్లేర్ చేయాలని వినతి

చిలకలపూడి(మచిలీపట్నం): రెండో నోటిఫికేషన్ ద్వారా గ్రామ, వార్డు సచివాలయాల్లో ఉద్యోగాలు పొంది అన్ని అర్హతలు ఉన్న వారికి ప్రొబేషన్ డిక్లేర్ చేయాలని గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగుల కృష్ణా జిల్లా కో–ఆర్డినేటర్ జి. గోపీచంద్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కలెక్టర్ చాంబర్ వద్ద శనివారం జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషాకు వినతిపత్రం అందజేశారు. సంఘ నాయకులు శ్రావణ్‌కుమార్, సాయిబాబు, రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

తీర ప్రాంత సమస్యల పరిష్కారానికి కృషి

గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే సింహాద్రి


ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే సింహాద్రి

నాగాయలంక(అవనిగడ్డ): నాగాయలంక, కోడూరు తీర ప్రాంతంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు అన్నారు. నాగాయలంక రెండో సచివాలయం పరిధిలో శనివారం ఎమ్మెల్యే సింహాద్రి, యువ నాయకుడు సింహాద్రి వికాస్ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. స్థానికుల నుంచి వచ్చిన పలు సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. నాగాయలంక మండలంలోని తీర ప్రాంతంలో అవుట్ ఫాల్ స్లూయిస్ గేట్లు దెబ్బతినడం వల్ల గ్రామాల్లోకి ఉప్పునీరు వచ్చి భూగర్భ జలాలు దెబ్బతింటున్నాయన్నారు. ఈ సమస్యతో పాటు తీర ప్రాంత సముద్ర కరకట్ట బలోపేతానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు పలు రాష్ట్రాలకు ఆదర్శనీయమన్నారు. జెడ్పీటీసీ మోకా బుచ్చిబాబు, మండల పార్టీ కన్వీనర్ భోగాది శేషగిరిరావు, ఏపీ అవుట్ సోర్సింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ మద్ది చిన్నారి, పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ఎన్ఎంఎంఎస్‌లో సత్తాచాటిన కోడూరు విద్యార్థులు

- అర్హత సాధించిన 22 మంది విద్యార్థులు
- జిల్లా మొదటి ర్యాంక్ కైవసం చేసుకున్న ప్రవల్లిక

కోడూరు: ఆర్థికంగా వెనుకబడిన, ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ మీన్స్ అండ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్)లో కోడూరు విద్యార్థులు సత్తా చాటారు. మండలంలోని ఐదు ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 22 మంది విద్యార్థులు స్కాలర్‌షిప్‌కు అర్హత సాధించారని ఎంఈఓ టీవీఎం రామదాసు తెలిపారు. కోడూరు మెయిన్ ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన పది మంది విద్యార్థులు బత్తుల ప్రవల్లిక, కన్నా యామిని, వి.ప్రణీత శంకర్, బత్తుల రేవంత్, కె.కీర్తి, వై.తులసి, గోలి శివమణికంఠ, బత్తుల చరణ్‌తేజ్, నీలా ఈశ్వరప్రసాద్, ఈ.పల్లవిలు అర్హత సాధించారని చెప్పారు. కోడూరు జెడ్పీ పాఠశాలకు చెందిన కె.భావన, పి.లౌక్య, ఎ.భవిత, జె.డోనాశ్రీ, కేఎల్ నరసింహస్వామి, సాలెంపాలెం జెడ్పీ పాఠశాలకు చెందిన సీహెచ్ గణేష్, సీహెచ్ శ్రీరామ్, జరుగువానిపాలెం ఎంపీయూపీ పాఠశాలకు చెందిన జె.డానియేలు, లింగారెడ్డిపాలెం జెడ్పీ పాఠశాలకు చెందిన వి.నాగశ్రీ, డి.మహేశ్వరి, జి.గీతాశ్రీ, ఎస్.లోకేష్‌లు అర్హత సాధించారని తెలిపారు. వీరితో కోడూరు మెయిన్ పాఠశాలకు చెందిన బత్తుల ప్రవల్లిక ఓపెన్ కేటగిరీలో జిల్లా ప్రథమ స్థానం కైవసం చేసుకుందన్నారు. అర్హత సాధించిన విద్యార్థులందరికి తొమ్మిది తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఏడాదికి రూ.12 వేల చొప్పున స్కాలర్‌షిప్‌ను కేంద్రం అందిస్తుందని వివరించారు. మండలం నుంచి 22 మంది విద్యార్థులు స్కాలర్‌షిప్‌నకు అర్హత సాధించడం ఇదే ప్రథమమని, వీరికి శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను, విద్యార్థులను ఎంఈఓ అభినందించారు. జిల్లా ఫస్ట్ కైవసం చేస్తున్న ప్రవల్లికను సర్పంచి వెన్నా షైనీ అభినందించారు.

చందాల విద్యార్థి ఎంపిక

కృత్తివెన్ను: జాతీయ మీన్స్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్)నకు చందాల ప్రాథమికోన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థి రామాని అనిల్‌కుమార్ ఎంపికయ్యాడని పాఠశాల హెచ్ఎం సీహెచ్‌వీ రమణ తెలిపారు. విద్యార్థికి ఇంటర్ మీడియట్ పూర్తయ్యే వరకు ఏడాదికి రూ.12 వేలు స్కాలర్‌షిప్‌గా అందుతుందని ఆయన వివరించారు.

డ్రెయిన్ నిర్మాణ పనులు ప్రారంభం


డ్రెయిన్ నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న పేర్ని కిట్టు. చిత్రంలో మేయర్ వెంకటేశ్వరమ్మ

మచిలీపట్నంటౌన్: 50వ డివిజన్ గుమాస్తాల కాలనీలో డ్రెయిన్ నిర్మాణ పనులను వైఎస్సార్ సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) శనివారం టెంకాయకొట్టి ప్రారంభించారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 4.27 లక్షలతో డ్రెయిన్ నిర్మాణ పనులు చేపట్టారు. పేర్ని కిట్టు మాట్లాడుతూ నగరంలోని కాలనీల్లో మురుగునీటి పారుదలకు పక్కా డ్రెయిన్లు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీనిలో భాగంగా 15వ ఆర్థిక సంఘం నిధులతో ఈ పనులు నిర్వహిస్తున్నామని చెప్పారు. మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, డెప్యూటీ మేయర్ లంకా సూరిబాబు, వైఎస్సార్ సీపీ డివిజన్ ఇన్‌చార్జి నాగరాజు, కార్పొరేటర్లు జోగి చిరంజీవి, కట్టా కేదారేశ్వరరావు, కో–ఆప్షన్ సభ్యులు మట్టా తులసి, బేతపూడి రవి పాల్గొన్నారు.